# భవిత కేంద్రంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**గోకవరం, పెన్ పవర్, డిసెంబర్ 03 :** స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జనసేన ,రామసేన సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కర్యక్రమంలో ఎంఇఓలు గౌరమ్మ,చిమ్మరాజుదొరలు పాల్గొని భవిత కేంద్రంలోని దివ్యాంగ విద్యార్థును ఉద్దేశించి ప్రసంగించారు.ఎంఈఓ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నాయకులు నక్క రామరాజు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థులకు భోజనాలను రామరాజు స్వయంగా వడ్డించారు.ఎటువంటి అవసరమైనా దివ్యాంగుల పిల్లల కోసం అండగా ఉంటానని నక్క రామరాజు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దోసపాటి సుబ్బారావు,గాజింగం నాని,రామసేన సభ్యులు దోసపాటి సుబ్బారావు, జాస్మిన్ స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ బత్తిన రామకృష్ణ భవిత కేంద్రం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాచపల్లిలో 'రైతన్నా మీకోసం' వర్క్‌షాప్



**ప్రత్తిపాడు, పెన్ పవర్, డిసెంబర్ 3 :** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతన్నా మీకోసం' వర్క్‌షాప్ నిర్వహించారు. గ్రామస్థాయి వ్యవసాయ అభివృద్ధిని లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి ప్రధాన అంశాలను అధికారులు రైతులకు వివరించారు. మండలంలోని ప్రతి గ్రామంలో జరుగుతున్న ఈ వర్క్‌షాప్‌లలో గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ లెక్కింపు, నేచురల్ ఫార్మింగ్, డైవర్షన్ నేచురల్ ఫార్మింగ్ అమలు పై రైతులకు మార్గనిర్దేశం చేశారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే వ్యూహం, ప్రస్తుత క్రాపింగ్ సిస్టమ్‌లోని సమస్యలు, మంచి ఆదాయం వచ్చేలా క్రాపింగ్ ప్యాటర్న్ మార్పుపై అధికారులు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పీడి పాల్, మండల రెవెన్యూ అధికారి సూర్యప్రభ , మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత, వెటర్నరీ అధికారులు, కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ర్యాలిలో లక్ష తమలపాకుల పూజ వైభవం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిశంబర్ 3:**ర్యాలి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి లక్ష తమలపాకుల పూజను భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకుడు రఘు ఆధ్వర్యంలో దాతల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్వామివారికి పంచామృతాభిషేకం చేశారు.

తరువాత మహిళలు భక్తితో తమలపాకులపై "శ్రీరామ" అని సింధూరంతో వ్రాసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెలిగించిన సహస్రజ్యోతులతో అలంకరించిన హనుమంతుని ఆకారం భక్తులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఆలయ వర్గాలు తీర్థప్రసాదాలు అందజేశాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా చిర్ల జగ్గిరెడ్డి



**ఆత్రేయపురం,పెన్ పవర్ డిసెంబర్ 3:** ఆత్రేయపురం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పమ్మి రాము ఇంటి పూర్తిగా దగ్ధమైన ఘటనపై జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి బుధవారం బాధితులను పరామర్శించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఆయన దగ్ధమైన ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు.మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్న జగ్గిరెడ్డి, పార్టీ తరఫున ఎప్పటికప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మూడు సీజన్ల పంటల ప్రణాళికలో రైతులు పలు సలహాలు,సూచనలు అందించాలి.

★ ఎంపీపీ తోట రవి.



**కిర్లంపూడి,పెన్ పవర్,డిసెంబర్ 3:** ఈ సీజన్ తో పాటు వచ్చే ఏడాది రెండు సీజన్లకు నిర్వహించే పంటల ప్రణాళికలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బందికి పలు సలహాలు,సూచనలు అందించాలని ఎంపీపీ తోట రవి పిలుపునిచ్చారు. కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో పంటల ప్రణాళిక పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పన నల్లబాబు, ప్రసన్న పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏఓ, నాగం సుధామాధురి ఆధ్వర్యంలో కిర్లంపూడి, జగపతినగరం, చిల్లంగి రైతు సేవ కేంద్రాలలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఏడాది రబీతోపాటు వచ్చే సంవత్సరం ఖరీఫ్,రబీ సీజన్లకు పంటల ప్రకారం ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని ఏఓ నాగం సుధామాధురి తెలిపారు.ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ శాఖ పరంగా తమకు కావలసిన విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అభ్యుదయ రైతులతో మాట్లాడి ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్,జె చిరంజీవి, కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చినబాబు, తూము కుమార్, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు, కాళ్ళ వెంకటేష్, గుడాల రాంబాబు మూడు గ్రామాల రైతులు కూటమి నాయకులు వ్యవసాయ శాఖ సిబ్బంది మణికంఠ, రమ్య, మంజుష పాల్గొన్నారు.

# రైతు బలపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం




★ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 3:**రైతు అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న అంకితభావాన్ని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. అంబాజీపేట మండల, చిరుతపూడి రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ నిర్వహించిన అవగాహన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రబీ, ఖరీఫ్ సీజన్‌లతో పాటు వరుసగా మూడు పంటకాలానికి సంబంధించిన పెట్టుబడులు, దిగుబడులు, లాభనష్టాల అంచనాలు రైతులకు స్పష్టంగా అందేలా వ్యవసాయ అధికారులు సమగ్ర సూచనలు అందించాలని అన్నారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గుర్తుచేస్తూ, పెట్టుబడి సాయం కింద ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా రెండు విడతల్లో రైతుల ఖాతాల్లో మొత్తం రూ.14వేలు జమ చేసినట్లు తెలిపారు. త్వరలో మూడో విడతగా మిగిలిన రూ. 6వేలు త్వరలో జమ కానున్నదని హామీ ఇచ్చారు. కోనసీమలో ప్రధానంగా వరి, అరటి, కొబ్బరి సాగు విస్తారంగా ఉన్నందున, వాటికి అనుబంధంగా చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు అందిస్తోందని, ఈ అవకాశాన్ని యువత, స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి. గన్నవరం టిడిపి కో కన్వీనర్స్ మోకా ఆనందసాగర్, దాసరి వి.వి. సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు రంపం సత్యనారాయణ, సర్పంచ్ కోట బేబిరాణి, ఎం.పి.టిసి. నేతల నాగరాజు, పబ్బినీడి రాంబాబు, మాజీ సర్పంచ్ సరెళ్ళ వెంకటేశ్వర్లు, నాగాబాత్తుల సుబ్బారావు,

మాజీ ఎంపిటిసి రంపం వీరభద్రరావు, అయ్యగారి సూరిబాబు, బొడ్డు శ్రీ రామచంద్రమూర్తి, జనసేన నాయకులు తోట అర్జునరావు, టిడిపి వార శ్రీ నుబాబు, సానబోయిన అర్జునరావు, కొప్పనీడి ఈశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# పీ-4 కుటుంబ దత్తతలో మనోజ్ సొంకర్ సేవా నిరతి

ఆర్థిక సహాయం – నిత్యావసర సరుకుల పంపిణీ



**పెన్ పవర్ ఉంగుటూరు – నవంబర్ 03**


పీ–4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శకులు తమ సేవా స్ఫూర్తిని మరింత పెంచుతున్నారు. నల్లమాడులో సోమవారం జరిగిన "రైతన్న మీకోసం" కార్యక్రమంలో మార్గదర్శకుడు, ప్రముఖ వ్యాపారవేత్త మనోజ్ సొంకర్ దంపతులు (మూలం బీహార్) పలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు.

ఆ హామీని నెరవేర్చుతూ, బుధవారం రామచంద్రపురంలో శ్రీరాముల వెంకటలక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అలాగే నల్లమాడులోని శాఖమూరి వెంకటేశ్‌మణి కుటుంబాన్ని ఆదుకుంటూ నిత్యావసర సరుకులు అందజేశారు. పిల్లల స్కూల్ ఫీజులు, పుస్తకాలు, దుస్తులు వంటి విద్యా అవసరాలన్నింటికీ సాయం అందిస్తామని మనోజ్ సొంకర్ దంపతులు ప్రకటించారు. తమ పరిశ్రమల్లో ఇద్దరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కూడా భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వేములపల్లి సుధీర్, సింగులూరి రామకృష్ణ, ఆచంట సత్యనారాయణ, పాతూరి నాని, నల్లా ఆనంద్, సొసైటీ డైరెక్టర్ గౌతు బాలభాస్కర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మార్గదర్శి మనోజ్ సొంకర్ మాట్లాడుతూ, "తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో నా వంతు భాగస్వామ్యం అందించడం నాకు ఆనందంగా ఉంది" అన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల ఆదరణ మరువలేనిది.




★ ఎన్ని జన్మలెత్తినా నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేను.

★ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్,డిసెంబర్ 3:**ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల ఆదరణ మరువలేనిదని, మా కుటుంబం పట్ల చూపిస్తున్న ప్రేమ,ఆప్యాయత ఎన్ని జన్మలెత్తినా నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేమని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. నియోజకవర్గ బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, మండల కమిటీలకు, గ్రామ కమిటీలకు,అనుబంధ కమిటీలకు కృతజ్ఞతా లేఖను విడుదల చేశారు. నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన రోజున నియోజకవర్గంలో పార్టీ జెండా రెపరెపలాడిస్తానని, విజయ పతాక ఎగరవేస్తామని ఆనాడు చెప్పడం జరిగిందన్నారు. ఇప్పుడు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా పార్టీ జెండా రెపరెపలాడుతుందని, మనం విజయపతాక ఎగురవేయడం ఇంకా ఎంతో దూరంలో లేదని భరోసా ఇస్తుందన్నారు. మన అధినాయకుడు ఏ సమస్యపై మాట్లాడినా వెను వెంటనే ఆ అవగాహనను ప్రజల్లో తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త శ్రమించడం నా అదృష్టమన్నారు. మండల, గ్రామస్థాయి నాయకులు నాకు ఫోన్ చేసి పార్టీ తరఫున కార్యక్రమాలు చేయడానికి ఎంతో ఉత్సాహం చూపించడమే కాకుండా, తమ విలువైన సూచనలు ఇవ్వడం తలచుకున్నప్పుడల్లా నా హృదయం గర్వంతో ఉప్పొంగుతుందన్నారు మీ నుంచి వస్తున్న స్పందన నన్ను ఆనందంతో ఉక్కిరిబిక్కిరి చేస్తుందన్నారు.వెళ్లిన ప్రతి చోట మీ అందరివల్ల ప్రజలను ఎంతో ఆప్యాయతతో పలకరించడం, ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏ కార్యక్రమానికి పిలుపు ఇచ్చినా శ్రమ అనుకోకుండా మీ బాధ్యతగా భావించి రావడమే కాకుండా, పార్టీ గళాన్ని బలంగా వినిపిస్తుంటే నాకు కొండంత బలం వచ్చినట్టు అనిపిస్తుంది అన్నారు.నా తండ్రి ముద్రగడకు కొంచెం అనారోగ్యం చేసినప్పుడు మీరందరూ నాకు ధైర్యం చెప్పిన తీరు నేను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. ఇంతమంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆశీస్సులు వల్లే నాన్న ముద్రగడ వేగంగా కోలుకున్నారన్నారు. ఈ ఏడాది పొడవునా తిరిగిన ప్రతి చోట తమంత తాముగా మా తాత జ్ఞాపకాలు, మా నాన్న చేసిన పనులు కళ్ళకు కట్టినట్లు వివరిస్తుంటే నేను సైతం అందరూ ఇలా చెప్పుకునేలా శ్రమించాలని అనిపిస్తుందన్నారు.ఇంత తక్కువ సమయంలో%ఎ%ఇంతమంది నుంచి ఈ స్థాయిలో ఆదరణ, ప్రోత్సాహం,ఆశీస్సులు లభిస్తాయని నేను ఊహించలేదన్నారు. అది నాకు దక్కిందంటే మన ప్రియతమ నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద మీ అందరికీ ఉన్న అచంచల ఆత్మవిశ్వాసము, ముద్రగడ కుటుంబం పై తరతరాలుగా మీరు చూపుతున్న ప్రేమాభిమానాలే కారణమని నాకు తెలుసన్నారు. త్వరలో మీ అందరి ప్రతినిధిగా నేను సైతం సేవలందించి మీ ఒడిదుడుకులను పరిష్కరించి మీ గుండె గుడిలో పదిలంగా గూడు కొట్టుకోవాలని ఆశిస్తూ మరొక్కసారి మీ అందరి ఆశీస్సులకు,ఆదరణకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని గిరిబాబు లేఖలో పేర్కొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు



**గోకవరం, పెన్ పవర్ నవంబర్ 03 :** దేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. బాబు రాజేంద్ర ప్రసాద్ చిత్రపటానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ భారత దేశానికీ మొదటి రాష్ట్రపతి అని, స్వాతంత్ర్య సమరయోధుడు, న్యాయవాది, పాత్రికేయుడు మరియు పండితుడు అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగా రమేష్, వీరాంజలి, పసల గణేష్, దేశాల నరేష్, కర్రి మణికంఠ, దోసపాటి సుబ్బారావు, తాడికొండ సురేష్, మండే గౌతమ్, తుమ్మల బుజ్జి, నెల్లి శ్రీను, ధార శ్రీను, మంగరౌత్ పద్దరాజు, నందూరి దుర్గా రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రైతు బాబును సన్మానించిన సీఎం చంద్రబాబు.



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 3.** రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనేది కూటమి ప్రభుత్వ ధ్యేయం. అందులో భాగంగా గోపాలపురం నియోజకవర్గం లో ప్రకృతి వ్యవసాయం చేస్తూ వివిధ రకాల పంటల పండించే ఏడుగురు రైతులని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సన్మానించారు. నల్లజర్ల లో జరిగిన రైతన్న మీకోసం అనే కార్యక్రమంలో నల్లజర్ల మండలం సింగరాజుపాలెం గ్రామానికి చెందిన రైతు దొండపాటి బాబు, గోపాలపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన గెడా జోగేంద్ర ప్రసాద్ మరో ఐదుగురు రైతులను సీఎం సన్మానించారు. ఈ సందర్భంగా దొండపాడు బాబు మాట్లాడుతూ తనకు ఉన్న పొలంలో మిక్స్ ఫార్మింగ్ సిస్టం కొనసాగిస్తున్నాను అన్నారు. అలాగే ఆవులు, గేదెలతో డైరీ నిర్వహిస్తున్నానన్నారు. ఒంగోలు తో పాటు ఈ ప్రాంతానికి చెందిన ఆవుల మూత్రాన్ని సేకరించి ఒక తొట్టిలో నిలువచేసి జీవామృతం తయారు చేస్తున్నానన్నారు. ఆ జీవామృతాన్ని పామాయిల్ తోటకు ఉపయోగించడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా అందజేస్తున్నానన్నారు. అలాగే నాటు కోడి పారంను పామాయిల్ తోటలో ఏర్పాటు చేశాను అన్నారు. తోటలో కోళ్లు పెంచడం వల్ల కలుపు మొక్కలు నివారించవచ్చని బాబు తెలిపారు. అలాగే పొలంలో చెరువు తవ్వి ఆర్గానిక్ పద్ధతిలో చేపలను సైతం పెంచి సొంతానికి ఉపయోగించుకోవడం పొరుగు వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అయితే ఇటువంటి రైతును మిగిలిన రైతుల ఆదర్శంగా తీసుకుని ప్రకృతి వ్యవసాయాన్ని సాగు చేసి ప్రజలకు ఆరోగ్యాన్ని అందించాలని పరువులు కోరుతున్నారు.

# పలుకు, జియోన్ దివ్యాంగుల పాఠశాలల విద్యార్థులకు మందులు, స్టిక్స్‌నుఅందజేత

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 4:**ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పలుకు స్కూల్ ఫర్ డెఫ్ పాఠశాలలో దవళేశ్వరం వద్ద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి 1వ సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మి పర్యవేక్షణలో నిర్వహించారు. శిబిరంలో కంటి, దంత, రక్తపరీక్షలు, శారీరక పరీక్షలు నిర్వహించి అనారోగ్యంగా ఉన్న పిల్లలకు మందులు అందజేశారు. కోటిపల్లి బస్ స్టాండ్ సమీపంలో ఉన్న జియోస్ పాఠశాలల్లో ఉన్న అంధ విద్యార్థులకు ఉపయోగపడే అంధుల స్టిక్స్‌ను శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దివ్యాంగుల పట్ల సమాజంలో వివక్షత అనూహ్యమని, వారికి అందుబాటులో ఉండే న్యాయసేవలు, సౌకర్యాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించడం బాధ్యత అని సూచించారు. న్యాయ సహాయం అవసరమైన వారు టోల్‌ఫ్రీ నంబర్ 15100 కు కాల్ చేసి న్యాయసలహాలు, సూచనలు పొందవచ్చని తెలిపారు. పిల్లలకు న్యాయ సమస్యలు ఎదురైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను




సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ విభాగం, దివ్యాంగుల సంక్షేమ శాఖ సిబ్బంది, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ సర్వీసెస్ పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా జగ్గన్నతోట ప్రభల తీర్థం
## త్వరలో రాష్ట్ర పండుగ గుర్తిస్తూ ప్రభుత్వం జీవో ప్రకటన

* రాష్ట్ర సృజనాత్మక,సాంస్కృతిక కమీషన్ చైర్ పర్సన్ తేజస్విని



**అంబాజీపేట, పెన్ పవర్ డిసెంబరు 3:**ఏళ్ళ చరిత్ర ప్రాముఖ్యత కలిగిన ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా జగ్గన్నతోట ప్రభల తీర్థంగా త్వరలో గుర్తింపు లభించనుందని సమాచారం.

సంక్రాంతి మన్నాడు అంబాజీపేట మండలం మొసలపల్లి శివారు జగ్గన్న తోటలో జరిగే ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగ గుర్తించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని జి.ఓ రాడమే తరవాయని రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక శాఖ చైర్పర్సన్ పొడపాటి తేజస్విని తెలిపారు . అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ కమిటీ సభ్యులు చైర్పర్సన్ తేజస్విని మర్యాదపూర్వకంగా విజయవాడలో ఆమె కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమె వీడియో ఒక సందేశాన్ని విడుదల చేశారు. కోనసీమ వాసుల చిరకాల వాంఛ అయిన ప్రభలతీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలనే కోరిక త్వరలో నెరవేరబోతొందని ఆమె తెలిపారు. తాను ఈ ఏడాది జనవరిలో జరిగిన ప్రభల తీర్థాన్ని తాను ప్రత్యక్షంగా వీక్షించానని అనంతరం ఇంత ప్రాముఖ్యత కలిగిన తీర్థంపై ఒక సమగ్ర నివేదికను తయారుచేసి ,ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పర్యాటక పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు సమర్పించారని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్సవంగా ప్రకటించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కూడా కోరారని వారు సుముఖత వ్యక్తం చేసి రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు తగిన చర్యలు తీసుకున్నారన్నారు. అయితే రాష్ట్ర పండుగగా ప్రకటించేందుకు జీ.వో విడుదల చేయవలసి ఉందని ఆమె వివరించారు.

**గుర్తింపు రావలిసిన వేడుక...**

ఆంధ్రప్రదేశ్ విభిన్న సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని దానిలో ఒకటైన సుమారు 450 ఏళ్ల చరిత్ర కలిగిన జగ్గన్నతోట ప్రభల తీర్థం రాష్ట్ర గుర్తింపు రావాల్సిన వేడుకని, త్వరలో రాష్ట్ర పండుగ గుర్తిస్తూ ప్రభుత్వం జీవో ప్రకటన విడుదల చేస్తుందని తేజస్విని స్పష్టం చేశారు. కాగా గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ ప్రభల తీర్థం విశిష్టతను, వైభవాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లడం అభినంద

నీయమని ఆమె శివ కేశవ యూత్ సభ్యులను అభినందించారు. తేజస్విని కలిసిన వారిలో తాతా శ్రీనివాస్, మట్టపర్తి చంద్రశేఖర్, శ్రీపాద వెంకటరమణ, పెద్దిరెడ్డి సతీష్, అయ్యగారి బోగి తదితరులు పాల్గొన్నారుఉంగుటూరు భవిత పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం

# వెంకటనగరం లో వై.సి.పి నాయకుడి కారు దగ్ధం చేసిన దుండగులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 3:** రూరల్ మండలం వెంకటనగరం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోత రమేష్ కు సంబంధించిన ఐ 20 కారును కొంత మంది దుండగులు పెట్రోల్ పోసి దగ్ధం చేసిన సంఘటన జరిగింది. ఈ ఘటనలో కారు పూర్తిగా ధ్వంసం అయిందని తెలుసుకున్న జిల్లా పార్టీ అధ్యక్షులు వేణుగోపాలకృష్ణ సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ కిషోర్ కి పూర్తి సమాచారాన్ని తెలియజేశారు. గతంలో ఎప్పుడు రాజమండ్రి రూరల్ నియోజ కవర్గంలో ఇలాంటి ఘటనలు జరగలేదని కొంతమంది ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని, ప్రశాంతంగా ఉండే పల్లెలు శాంతి భద్రతల సమస్య ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరగతిన విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని కోరారు. అనంతరం చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తనయుడు చెల్లుబోయిన నరేన్, పార్టీ నాయకులు కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రమేష్ కుటుంబ సభ్యులను కలిసి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆధైర్య పడవద్దని, న్యాయం జరిగే వరకూ పోరాటం చేద్దామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆచంట కళ్యాణ్, సుందరపల్లి అనిల్,చాప రాజా,అప్పా పరిమళ కుమార్,ఓడూరి రాంకీ,కోల్లి వెంకటరత్నం,కల్లూరి చైతన్య,ఉండ్రజవరపు సూర్య,నక్కా దనరాజ్,అల్లంపల్లి శ్రీను,పంతం ప్రసాద్,తదితరులు ఉన్నారు.

# అన్యం జానకి రామయ్య సేవలు చిరస్మరణీయం

* కుటుంబానికి రూ.1 లక్ష సహాయం చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్




**రామచంద్రపురం, పెన్ పవర్,డిసెంబర్ 3:**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్యం జానకి రామయ్య గారి అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, బుధవారం వెల్ల గ్రామాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం నూరిపోశారు. మంత్రి సుభాష్ జానకి రామయ్య చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ, ఆయన పార్టీ సేవలకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని, ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తి అని గుర్తుచేశారు. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మర ణీయమని అన్నారు.కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చిన మంత్రి, తన వ్యక్తిగత నిధుల నుంచి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించారు.తక్షణ సహాయం మాత్రమే కాక, భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం కూడా పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాజులూరులో ప్రపంచ ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు

**దివ్యాంగుల సామర్థ్యాలకు అందరూ అండగా ఉండాలి: ఎం.పీడి.ఓ జె. రాంబాబు**




**కాజులూరు, పెన్ పవర్,డిసెంబర్ 3:**ప్రపంచ ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో అధికారులు కలిసి కేక్ కట్ చేసి దినోత్సవాన్ని ప్రత్యేకంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మాట్లాడుతూ,"దివ్యాంగులను వివక్ష లేకుండా మనతో సమాన దృష్టితో చూడాలి.వారిలో ఉన్న ప్రతిభను గౌరవించాలి. ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్స్ వంటి ఎన్నో మందిలో అసాధారణ ప్రతిభ ఉంది" అని పేర్కొన్నారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

కార్యక్రమంలో డిప్యూటీ ఎం.పీడి.ఓ (జీఎస్ డబ్ల్యు ఎస్) యం. సత్య నారాయణ మూర్తి, ఎంఈఓ%-%2 జాన్, సర్వ శిక్షా అభియాన్ ఐ.ఆర్.పీఎస్ జయప్రకాశ్ రెడ్డి, ఓ.శివ,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఏవో పద్మలత , మైధిలి,వెంకటేష్,ఉపాధి హామీ సిబ్బంది,ఏపీవో బి.వెంకటలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 3 :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అన్నారు. మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆర్డీవో శ్రీరమణి మాట్లాడుతూ అధిక లాభాలు వచ్చే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతులకు ప్రభుత్వం అందించే రాయితీలు, ఇతరత్రా అంశాలను వివరించారు. అలాగే పంచసూత్రాలను సాగులో అమలు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు



సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ టి. రామస్వామి, మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్, మండల ఉద్యాన శాఖాధికారిణి కె. సత్యశైలజ, తహసీల్దార్ సిహెచ్. వెంకటలక్ష్మి, పశు వైద్యాధికారి డాక్టర్ కె. రాకేష్, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నేడు పెద్దాపురం డీడీవో కార్యాలయం ప్రారంభం




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 3 :** పంచాయతీరాజ్ శాఖలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజినల్ అభివృద్ధి అధికారుల (డీడీవో) కార్యాలయాలు గురువారం ప్రారంభించనున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలన వ్యవహారాల పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. రెవెన్యూ శాఖలో రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవో) ఉన్నట్లే, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లోను ఉండాలని డీడీవోలను ఇటీవల నియమించారు. ఈమేరకు చిత్తూరులో నిర్వహించే సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొని, అక్కడి నుంచే అన్ని జిల్లాల్లోని కార్యాలయాలను వర్చువల్ ప్రారంభించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే పెద్దాపురం పట్టణంలో స్థానిక రామారావుపేటలోని డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం గురువారం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిడివో మద్దిపట్ల శ్యామల తెలిపారు.

# యూహెచ్‌సీల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**యూహెచ్‌సీ ఛైర్మన్లతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి సమావేశం**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 4:**అర్బన్ హెల్త్ సెంటర్ల (యూహెచ్‌సీ) ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం జరుగుతోందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగరంలోని 8 యూహెచ్‌సీల ఛైర్మన్లతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమావేశమయ్యారు. యూహెచ్‌సీల్లో సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అర్బన్ హెల్త్ సెంటర్లకు ఛైర్మన్లను నియమించి సౌకర్యాలు మెరుగుపరచడం జరిగిందన్నారు. యూహెచ్‌సీలకు వచ్చే ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఛైర్మన్లకు సూచించారు. యూహెచ్‌సీల పట్ల ప్రజలకు నమ్మకం పెరిగి ఓపీ కూడా బాగా పెరిగిందన్నారు. ఈ సమావేశంలో యూహెచ్ సీల



ఛైర్మన్లు చెల్లుబోయిన సూర్య నారా యణమూర్తి, చొప్పెర్ల భద్రరావు, బుడ్డిగ గోపాలకృష్ణ, రాయుడు గణేష్, బేసరి చిన్ని, అనుసూరి వెంకట శ్రీనివాసరావు, శ్కైలేంధర్ కుమార్ జైన్ పాల్గొన్నారు.

# వికలాంగుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలి -ఎంపీడీవో జీ.ఆర్. మనోజ్




**పెన్ పవర్, ఉంగుటూరు- నవంబర్ 03:**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉంగుటూరు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలోని భవిత పాఠశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ఉంగుటూరు ఎంపీడీవో శ్రీ జీ.ఆర్. మనోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "వికలాంగుల్లో కూడా ఏదో ఒక రంగంలో సహజ ప్రతిభ దాగి ఉంటుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి" అని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే అన్ని వసతులను సమర్థంగా కల్పించేందుకు మండల పరిపాలన కృషి చేస్తుందని తెలిపారు. మండలంలో మొత్తం 1803 దివ్యాంగుల పెన్షన్లు ఉదయాన్నే వారి ఇంటి వద్దకే అందజేస్తున్నామని ఆయన అన్నారు.

కార్యంలో దివ్యాంగుల దినోత్సవం సందర్బంగా కేక్ కట్ చేసి పిల్లలకు శు భాకాంక్షలు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి, డిప్యూటీ డీఈఓ శ్రీమతి రవీంద్ర భారతి, ఉంగుటూరు గ్రామ సర్పంచ్ లక్ష్మి, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్థానిక పెద్దలు, వికలాంగుల సొసైటీ సభ్యుడు దుర్గారావు, దివ్యాంగులైన చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్స్ పద్మావతి తొలగింపును వెనక్కి తీసుకోవాలని ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ వినతి

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 3:**తుని ఏరియా ఆసుపత్రిలో సర్జరీ కేసులో జరిగిన ఘటన నేపథ్యంలో స్టాఫ్ నర్స్ పి. పద్మావతిని విధుల నుంచి తొలగించిన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు జిల్లా అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు.జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కె. మహేశ్వరరావు (డీసీ హెచ్ ఎస్),జిల్లా రెవెన్యూ అధికారి జే. వెంకట్రావు లను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి. స్వామి బాబు,జిల్లా అధ్యక్ష- కార్యదర్శి ఏ. పద్మావతి, కార్యదర్శి ఎస్.ఎం. వల్లి, ట్రెజరర్ టీ. రాణి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా బి. స్వామి బాబు మాట్లాడుతూసర్జరీ సమయంలో ఆపరేషన్ థియేటర్లో స్టాఫ్ నర్స్ డాక్టర్ సూచనల మేరకే పని చేస్తారని, స్వతంత్ర నిర్ణయాధికార మేమీ ఉండదని ఆయన తెలిపారు. 13 ఏళ్ల సర్వీసులో ఒకటైనా రిమార్క్ లేని పద్మావతిని తొలగించడం తీవ్ర అన్యాయం అని పేర్కొన్నారు.కుటుంబ ఆర్థిక పరిస్థితులు, మానసిక వేదనను పరిగణలోకి తీసుకుని సమగ్ర విచారణ అనంతరం ఆమెను తిరిగి సర్వీస్‌లోకి తీసుకుని పునర్ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని యూనియన్ కోరింది.వినతిపై సానుకూలంగా స్పందించిన డాక్టర్ కే. మహేశ్వరరావు,జే.వెంకట్రావు పైస్థాయి అధికారులకు విషయం తెలియజేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఏలేశ్వరం, జగ్గంపేట, తుని, పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం, పెదపూడి, ప్రత్తిపాడు, రౌతులపూడి, తాళ్లరేవు తదితర ఆసుపత్రుల యూనియన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.



